సంపుటి :02 సంచిక :119 పేజీలు :05
వెల ₹5
అక్షర దర్బార్
www.aksharadarbar.com
Voice of the people
సోమవారం 30, జూన్ 2025




# సంఘటితంగా పోరాడుదాం

- నేడంతా డిజిటల్ మయమే
- చిన్న చూపు చూస్తే ఊరుకునేది లేదు
- ఓరుగల్లు డిజిటల్ మీడియా ఎడిటర్స్
- డిజిటల్ మీడియా ఎడిటర్స్ కార్యవర్గం ఎన్నిక
- అధ్యక్షుడిగా కేశవమూర్తి, కార్యదర్శిగా రాజేశ్వర్ రావు

04

# కమల దళపతి రామచందర్‌రావు

## మంగళ వారం అధికారికంగా అధిష్ఠానం ప్రకటన




- నామినేషన్ దాఖలు చేయాలని ఆదేశం
- పార్టీలో విద్యార్థి దశ నుంచి ఆయన సేవలు

భారత జనతా పార్టీ (బీజేపీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరు..? అన్న సస్పెన్స్‌కు అధిష్ఠానం తెరదించింది. పార్టీ దళపతిగా మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు పేరును ఖరారు చేసింది. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పదవికి నామినేషన్ వేయాలని ఆదేశించింది. రామచందర్‌రావు మధ్యాహ్నం 2 గంటలకు రామచందర్‌రావు నామినేషన్ దాఖలు చేస్తారు. ఇక ఆయన గెలుపు లాంఛనమనే చెప్పాలి. రామచందర్‌రావు చదువుకునే రోజుల నుంచే నాటి భారతీయ జన సంఘ్ అనుబంధ సంఘమైన అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)లో విద్యార్థి నేతగా పనిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీ కార్యదర్శిగా, భారతీయ జనతా పార్టీ యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. న్యాయవాదిగా పార్టీకి లీగల్ సెల్ కన్వీనర్‌గా వ్యవహరించారు. తెలంగాణ వచ్చిన తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజిగిరి స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత జరిగిన శాసన మండలి ఎన్నికల్లో గెలిచి శాసనమండలి సభ్యుడయ్యారు. 2017లో పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా సేవలందించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో మాల్కాజిగిరి స్థానం నుంచి పోటీ చేసి మరోసారి ఓటమి పాలయ్యారు. 2021లో జరిగిన మండలి ఎన్నికల్లో మళ్లీ ఓటమి చెందారు. పార్టీ పట్ల నిబద్ధత వ్యవహరిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నందుకు ఆయనకు అధిష్ఠానం పదవి కట్టబెడుతున్నది. మంగళ వారం ఆయన ఎంపికను అధికారికంగా ప్రకటించనున్నది. -అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి

- యువజన, యువ మోర్చా విభాగాల్లో సుదీర్ఘ అనుభవం
- ఆయన ఎంపికపై ఎమ్మెల్యే రాజాసింగ్ అభ్యంతరం
- ఏకపక్ష నిర్ణయమంటూ పార్టీకి రాజీనామా

02

# గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా



బీజేపీ అధిష్ఠానం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచందర్‌రావును ఎంపిక చేస్తుందన్న ప్రచారం నేపథ్యంలో గోషామహల్ ఎమ్మెల్యే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధిష్ఠానం కనీసం మరో వ్యక్తిని రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ అయినా వేయనివ్వలేదని వాపోయారు. సాధారణంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికంటే.. బూత్ లెవల్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో ముఖ్యనేతల వరకు ఓటేసి ఎన్నుకోవాల్సి ఉంటుందని, కానీ.. ఏకపక్షంగా పదవి కట్టబెట్టడం సరికాదని అభిప్రాయపడ్డారు.

02



విలాసాగర్ లో మళ్లీ మొదలైన

# ఇసుక దందా!

- డంపులు ఏర్పాటు చేసి లారీల్లో తరలింపు
- భూపాలపల్లి నుంచి వస్తున్న ట్రాక్టర్లు
- కాటారం టూ భూపాలపల్లి మధ్యలో డంపులు చేసి తరలింపు
- వర్షాకాలం కావడంతో ఇసుకకు రెక్కలు
- క్యాష్ చేసుకుంటున్న ఇసుకాసురులు

05



# బూడిదైన బతుకులు

- సంగారెడ్డి జిల్లా పారిశ్రామికవాడలో అగ్నిప్రమాదం
- మంటల్లో ఐదుగురు సజీవ దహనం
- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ఎనిమిది మంది మృతి
- పదుల సంఖ్యలో క్షతగాత్రులు.. పలువురి పరిస్థితి విషమం

05





# గోదాము పనుల ప్రారంభం

## - ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న మంత్రి పొంగులేటి

అక్షరదర్బార్, రాయపర్తి: వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో సోమవారం రూ.14.17 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాము పనులకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, పాలకుర్తి, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు మామిడాల యశస్విని రెడ్డి, కేఆర్ నాగరాజులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఇతర అధికారులు,



కాంగ్రెస్ పార్టీ నేతలు ఝాన్సీరెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొన్నారు.

# గుడుంబా అమ్మితే కఠిన చర్యలు: ఎస్సై పరమేశ్వర్

అక్షర దర్బార్, శాయంపేట : గుడుంబా అమ్మితే కఠిన చర్యలు తప్పవని శాయంపేట ఎస్సై జే.పరమేశ్వర్ హెచ్చరించారు. సోమవారం మండలంలో ఎస్సై పరమేశ్వర్ సిబ్బందితో శాయంపేట గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా మేరగుత్తుల లక్ష్మి ఇంటి వద్ద గుడుంబా విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడి చేసి పది లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని మహిళను అదుపులో తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం నిందితురాలిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నటు తెలిపారు.



# కమల దళపతి రామచందర్ రావు



- మంగళవారం అధికారికంగా అధిష్ఠానం ప్రకటన
- నామినేషన్ దాఖలు చేయాలని ఆదేశం
- పార్టీలో విద్యార్థి దశ నుంచి ఆయన సేవలు
- యువజన, యువ మోర్చా విభాగాల్లో సుదీర్ఘ అనుభవం
- ఆయన ఎంపికపై ఎమ్మెల్యే రాజాసింగ్ అభ్యంతరం
- ఏకపక్ష నిర్ణయమంటూ పార్టీకి రాజీనామా

**అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి:**

భారత జనతా పార్టీ (బీజేపీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరు..? అన్న సస్పెన్స్కు అధిష్ఠానం తెరదించింది. పార్టీ దళపతిగా మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు పేరును ఖరారు చేసింది. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పదవికి నామినేషన్ వేయాలని ఆదేశించింది. రామచంద్రరావు మధ్యాహ్నం 2 గంటలకు రామచంద్రరావు నామినేషన్ దాఖలు చేస్తారు. ఇక ఆయన గెలుపు లాంఛనమనే చెప్పాలి. రామచంద్రరావు చదువుకునే రోజుల నుంచే నాటి భారతీయ జన సంఘ్ అనుబంధ సంఘమైన అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)లో విద్యార్థి నేతగా పనిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీ కార్యదర్శిగా, భారతీయ జనతా పార్టీ యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. న్యాయవాదిగా పార్టీకి లీగల్ సెల్ కన్వీనర్గా వ్యవహరించారు. తెలంగాణ వచ్చిన తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజిగిరి స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత జరిగిన శాసన మండలి ఎన్నికల్లో గెలిచి శాసనమండలి సభ్యుడయ్యారు. 2017లో పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా సేవలందించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో మాల్కాజిగిరి స్థానం నుంచి పోటీ చేసి మరోసారి ఓటమి పాలయ్యారు. 2021లో జరిగిన మండలి ఎన్నికల్లో మళ్లీ ఓటమి చెందారు. పార్టీ పట్ల నిబద్ధత వ్యవహరిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నందుకు ఆయనకు అధిష్ఠానం పదవి కట్టబెడుతున్నది. మంగళవారం ఆయన ఎంపికను అధికారికంగా ప్రకటించనున్నది.

## - ఇప్పటివరకు ఎంతోమంది పేర్లు..

నిన్నమొన్నటివరకు పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులో ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్రావు, డీకే అరుణ, ధర్మపురి అర్వింద్ పేర్లు ప్రముఖంగా వినిపించాయి. ఒకదశలో గతంలో పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి నిర్వహించిన బండి సంజయ్కే మళ్లీ బాధ్యతలు తీసుకుంటారని కూడా ప్రచారం నడించింది. కొందరు మాత్రం మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావుకు కూడా అవకాశం ఉందని అంచనా వేశారు. ఇప్పుడు ఆ అంచనానే నిజమైంది. అధిష్ఠానం రామచంద్రరావు పేరునే ఖరారు చేసి, పార్టీ నుంచి ఆయన ఒక్కరినే నామినేషన్ వేయమని సూచించింది. ఆ నిర్ణయాన్ని ఎమ్మెల్యే రాజాసింగ్ తో పాటు మరికొందరు తప్పుబడుతున్నారు. ఏకపక్షంగా ఆ అధ్యక్ష పదవి కట్టబెట్టడం సరికాదని అన్నారు.

## - గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా

బీజేపీ అధిష్ఠానం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావును ఎంపిక చేస్తుందన్న ప్రచారం నేపథ్యంలో గోషామహల్ ఎమ్మెల్యే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధిష్ఠానం కనీసం మరో వ్యక్తిని రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ అయినా వేయనివ్వలేదని వాపోయారు. సాధారణంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికంటే.. బూత్ లెవల్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో ముఖ్యనేతల వరకు ఓటేసి ఎన్నుకోవాల్సి ఉంటుందని, కానీ.. ఏకపక్షంగా పదవి కట్టబెట్టడం సరికాదని అభిప్రాయపడ్డారు. 'నీకు నచ్చిన వాడు.. నాకు నచ్చినవాడు.. నావాడు, నీవాడు.' అంటూ పదవులు ఇచ్చుకుంటూ పోతే పార్టీకి తీవ్రమైన నష్టం కలుగుతుందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రావాలంటే పార్టీ బలోపేతం కావాల్సి ఉందన్నారు. 'పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నామినేషన్ వేసేందుకు నేను రాష్ట్ర కార్యాలయానికి వెళ్లాను. నామినేషన్ కోసం దరఖాస్తు తీసుకున్నాను. కానీ కొందరు సస్పెండ్ చేస్తామని బెదిరించారు. కొందరు మద్దతు ఇవ్వకపోవటంతో నేను నామినేషన్ వేయలేకపోయాను. ఈ కారణంతోనే నేను పార్టీకి రాజీనామా చేశాను. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి రాజీనామా లేఖ పంపించినట్లు వెల్లడించారు.

### ప్రకటన రాకముందే రాద్ధాంతం ఎందుకు?

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి నియామకంపై ఉత్కంఠ, వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అధిష్ఠానం పార్టీ అధ్యక్షుడిని ప్రకటించకముందే కొందరు అనవసర చర్చ లేవనెత్తుతున్నారని ఎమ్మెల్యే రాజాసింగ్ ను ఉద్దేశించి చురకలు అంటించారు. ఎవరికి అధ్యక్ష పదవి అప్పగించవచ్చనేది.. ఎవరైనా సూచించవచ్చని.. కానీ ఎవరికి పదవి కట్టబెట్టాలి అనేది మాత్రం అధిష్ఠానమే చూసుకుంటుందని తేల్చిచెప్పారు.**

# నైన్ పాక కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కంకణాల శంకర్

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలం నైన్ పాక గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీని సోమవారం ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు గుట్ల తిరుపతి తెలిపారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా కంకణాల శంకర్, గౌరవ అధ్యక్షులుగా నల్ల బెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పెండెల భిక్షపతి, నూక వీరన్న,యథండ్ల మహేష్,ప్రధాన కార్యదర్శి జంగా కుమార్,సహాయ కార్యదర్శి గొడుగు సతీష్,ము రమేష్,పేరుక రాములు,కోశాధికారి చిన్నాళ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లబోయిన శివకుమార్,ప్రచార కార్యదర్శి కవటి అజయ్, గౌరవ సభ్యులు కట్టేకొల్ల పెద్ద మొండయ్య, వావిళ్ళ రాములు,కొప్పుల కొమురయ్య, రాయరకుల రమేష్, రాజమొగిలి, ముద్దంగుల ఐలయ్య, కసుపద పెద్దుల చారి, కొప్పుల రవిందర్, కట్టెకొల్ల మల్లేష్, పెరుక చంద్రమొగిలి, నాగుల దేవేందర్, రాయరాకుల నారాయణ, కషిపాక తిరుపతి, జాంగ మల్లేష్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు నక్క భాస్కర్ తొట్ల రాజయ్య మారెళ్ళ దేవేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలంలోని రైతులంతా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారిని సన్నీ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె మండల కేంద్రంలో మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం రైతు వేదికలో రిజిస్ట్రీ కార్యక్రమం కొనసాగుతుందని ఆమె తెలిపారు. రైతులు తమ ఆధార్ కార్డు మరియు ఆధార్ కార్డుకు లింక్ చేయబడిన మొబైల్ నెంబర్ తీసుకొని చిట్యాల రైతు వేదికలో ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలన్నారు. పట్టా పాస్ పుస్తకం కలిగి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని ఆమె కోరారు. మరిన్ని వివరాల కోసం 8977768760 ఈ నెంబర్లో సంప్రదించాలని అన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి; మద్యం మత్తులో జరిగే రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రొఫెషనరీ ఎస్సై మానస డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. భారీ వాహనాలతో పాటు టూ వీలర్ త్రీ వీలర్ తదితర వాహనాలను నడిపే డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు.





# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

అక్షర దర్బార్, శాయంపేట : మండలంలోని కొప్పుల ప్రాథమిక పాఠశాల, నాలుగేళ్లుగా మూతబడిన గొల్లపల్లి ప్రాథమిక పాఠశాలను పున: ప్రారంభించినట్లు ఎంఈవో భిక్షపతి తెలిపారు. ప్రభుత్వ పాఠశాల అవసరాన్ని గుర్తించిన గ్రామస్తుల అభ్యర్థన మేరకు పాఠశాలలను తిరిగి ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సామూహిక అక్షర అభ్యాస కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈవో, ఎంపీడీవో రంజిత్, ఏఎస్ఓ, ఆర్ఐ హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను బతికించే ప్రయత్నం చేయడం అభినందనీయమని కొనియాడారు.

# విద్యార్థిని బలవన్మరణం

- గురుకుల పాఠశాలలో ఘటన
- మృతురాలి కుటుంబ సభ్యుల ఆందోళన

అక్షరదర్బార్, పరకాల: బాత్రూమ్ లో ఉరేసుకుని ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన హనుమకొండ జిల్లా పరకాల మండలం మల్లక్కపేట టీజీడబ్ల్యూఆర్ఎస్ గురుకులంలో చోటుచేసుకున్నది. ఏసీపీ సతీశ్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. పరకాల పట్టణంలోని రాజీపేటకు చెందిన ఏకు ఈశ్వర్ కుమార్తె (15) మల్లక్కపేట గురుకులంలో పదో తరగతి చదువుతున్నది. రోజూ లాగానే సోమవారం తరగతులకు హాజరైంది. ఇంటర్వెల్ సమయం లో



మృతురాలి ఫైల్ ఫోటో

బాత్రూమ్ కి వెళ్లిన ఆమె ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న ప్రిన్సిపాల్, సిబ్బంది ఆమెను పరకాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు బాలికను పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు గురుకులానికి చేరుకున్నారు. అప్పటికే గేటు బయట ఆందోళన చేస్తున్న మృతురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. తమ కుమార్తె మృతికి గల కారణాలు తెలపాలని తండ్రి ఈశ్వర్, బంధువులు డిమాండ్ చేశారు. విచారించి వివరాలు వెల్లడిస్తామని ఏసీపీ హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.




పాఠశాల ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థిని బంధువులు



# మెడికల్ కాలేజీ నియామకాల్లో
# లోపించిన పారదర్శకత!

- గందరగోళంగా ఏజెన్సీ పనితీరు
- అభాసుపాలవుతున్న ఔట్ సోర్సింగ్ ఉత్తర్వులు
- లబోదిబోమంటున్న నిరుద్యోగులు



**అక్షర దర్బార్, నర్సంపేట :**

నర్సంపేట మెడికల్ కాలేజీలో చేపట్టనున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకంలో పారదర్శకత లోపిస్తున్నట్లు విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. అడ్డదారిలో నియామకాలు జరుగుతున్నాయని ఓ వైపు అర్హులైన దరఖాస్తు దారులు ఆరోపిస్తుండగా మరో వైపు ప్రభుత్వం నియమించిన ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ఇచ్చిన నియామక ఉత్తర్వులను మెడికల్ కాలేజీ అధికారులు వ్యతిరేకిస్తుండటం ఆరోపణలకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అసలు మెడికల్ కాలేజీలో ప్రభుత్వం తలపెట్టిన ఔట్ సోర్సింగ్ నియామకాల పట్ల అందరిలో అనుమానాలు తలెత్తుతున్నాయి. అర్హతలకన్నా ప్రధానంగా డబ్బులే ఈ నియామకాల్లో ప్రభావం చూపెడుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల దాదాపు 30మందికి పైగా నియామక పత్రాలతో మెడికల్ కాలేజీకి చేరుకున్న వారికి కాలేజీ నిర్వాహకులు అడ్డు చెప్పడం కలకలం రేపుతోంది. జాయిన్ చేసుకోపోవడం పక్కన పెట్టి, అసలు మీ జాయినింగ్ కి సంబంధించి ఎలాంటి ఉత్తర్వులు తమకు అందలేదని సమాధానం చెప్పడం నియామక ఉత్తర్వులు ఔట్ సోర్సింగ్ ద్వారా అందుకున్న వారిలో ఆందోళన రేకెత్తించింది. ఇదే సమయంలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారిలో నియామక ప్రక్రియ పట్ల పలు అనుమానాలు లేవనెత్తుతోంది.

## ఉత్తర్వులున్నా వద్దన్నారు..!

నర్సంపేట పట్టణంలో నూతనంగా ఏర్పడిన మెడికల్ కాలేజీలో టెక్నికల్, నాన్ టెక్నికల్ ఉద్యోగాలకు సంబంధించి అర్హులను ఎంపిక చేయడానికి ప్రభుత్వం ఓ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీని నియమించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అర్హులైన పలువురికి నియామక ఉత్తర్వులను ఇస్తూ అపాయింట్ మెంట్ లెటర్ లను అందజేసింది. ఈ నెల 18వ తేదీన జారీ చేసిన నియామక ఉత్తర్వులను తీసుకుని సదరు అభ్యర్థులు పట్టణశివారులో గల మెడికల్ కాలేజీకి చేరుకున్నారు.వేర్వేరు విభాగాల ఉద్యోగాల్లో

### ప్రభుత్వ ఉత్తర్వులు వస్తేనే చేర్చుకుంటాం

**నర్సంపేట వైద్య కళాశాలకు సంబంధించి ఎటువంటీ నియామకాలు ఇటీవల చేపట్టలేదు. ఏజెన్సీ తొందరపడి అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు అందజేశారు. ప్రభుత్వం నుండి కొనసాగింపుగా ఎలాంటీ ఉత్తర్వులు ఇంకా అందలేదు. ఉత్తర్వులు అందాకే అభ్యర్థులను చేర్చుకుంటాం. వాస్తవానికి ఏడాదికి అవసరాన్ని బట్టి భర్తీ ప్రక్రియ చేపట్టాలి. అవగాహన, సమన్వయ లోపంతో ఏజెన్సీ ఖాళీల ప్రకటన ఒకేసారి చేసింది. ఏడాదికి కొన్ని చొప్పున, వచ్చే ఐదేళ్లకు చేయాల్సి ఉండే. గతేడాది ఒకేసారి180 పోస్టులకు నోటిఫికేషన్ వేయడం అపోహలకు కారణం అవుతోంది. నిబంధనల ప్రకారమే ఉద్యోగాల భర్తీ చేపడతాం.**

- డా. మోహన్ దాస్ , ప్రిన్సిపాల్

చేరేందుకు నియామక పత్రాలతో వైద్య కళాశాలకు వచ్చిన అభ్యర్థులను చూసి వైద్య కళాశాల అధికారులు విస్తుబోతున్నారు. ప్రభుత్వం నుంచి ఉద్యోగాల కొనసాగింపు జీవో రాకుండా నియామకాలు ఎలా చేపడుతాని కళాశాల, వైద్యశాల అధికారులు అంటున్నారు. మరోవైపు జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా స్థానికేతరులకు నియామక పత్రాలు ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఎట్టకేలకు నియామక పత్రాలతో ఆశతో మెడికల్ కాలేజీకి చేరుకున్న వారికి నిరాశే ఎదురైంది. ఉద్యోగాల్లో చేర్చుకునేది లేదని వైద్య కళాశాల యాజమాన్యం వారిని తిరిగి పంపించేశారు. మరోవైపు ఓ ప్రజాప్రతినిధి ఆదేశాలతోనే అభ్యర్థులకు నియామక పత్రాలు ఇచ్చినట్లు ఏజెన్సీ నిర్వాహకులు చెబుతుండటం కొసమెరుపు.

## నియామక ప్రక్రియ మొదలు...

నర్సంపేట పట్టణ శివారులో గల దామెర చెరువు దగ్గరలో మెడికల్ కాలేజీ, జిల్లా స్థాయి ఆస్పత్రికి గత ప్రభుత్వంలో జీవో మంజూరు అయ్యాయి. అనంతరం పనులు సైతం పూర్తి అయ్యాయి. ఈ నేపథ్యంలో మెడికల్ కాలేజీ, జిల్లా ఆస్పత్రి కిందిస్థాయి సిబ్బంది ఏర్పాటు కోసం ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకి బాధ్యతలు అప్పజెప్పింది. వచ్చే ఐదేళ్లలో మొత్తం 212 ఉద్యోగాల భర్తీకి అధికారులు అనుమతి ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. వీటిలో ప్రతీ ఏడాది వైద్య కళాశాల అవసరాల దృష్ట్యా ఐదు దశలలో పూర్తి నియామక ప్రక్రియ చేపట్టాల్సి ఉంది. అయితే ఇందుకు విరుద్ధంగా అప్పటికే నియమించిన నవోదయ ఏజెన్సీ 180 ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో వేల సంఖ్యలో నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకున్నారు. ఈ క్రమంలో ముగ్గురు వ్యక్తులు గ్రూప్ గా ఏర్పడి ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేసిన ఘటనలు, అనంతరం వారిని పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే జిల్లా వ్యాప్తంగా వైద్య కళాశాలలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను అంగడి సరుకుగా మార్చి అమ్ముతున్నారన్న ప్రచారం గతేడాది జోరుగా సాగింది. మరోవైపు అప్పటికే నవోదయ ఏజెన్సీ 212 టెక్నికల్, నాన్ టెక్నికల్ ఉద్యోగాలలో 32 పోస్టులను భర్తీ చేసింది. కొద్ది రోజుల్లోనే ఈ విషయంపై పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. డబ్బులు చేతులు మారాయని, పలుకుబడి ఉన్నోడిదే జాబ్ అని భర్తీ ప్రక్రియలో పలు అక్రమాలు చోటుచేసుకున్నాయని బాహాటంగానే విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద సదరు ఏజెన్సీని తప్పిస్తూ గణేష్ మ్యాన్ పవర్ సర్వీసెస్ కు ఉద్యోగాల భర్తీ బాధ్యతలు అప్పగించారు.

### ఉద్యోగాల ఎంపిక ఇలా...

**నర్సంపేట వైద్యశాల, కళాశాలకు గతేడాది దరఖాస్తులు ఆహ్వానించడంతో పెద్ద ఎత్తున నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం ఉన్న 212 ఉద్యోగాలలో ప్రతీ ఏడాది దాదాపు 50-65 వరకు వైద్య శాఖల అవసరాల నిమిత్తం నియామకం చేపట్టాల్సి ఉంది. మెజారిటీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకొని ఏడాది గడుస్తోంది. ఈ నేపథ్యంలో కొత్తగా ప్రకటన అయిన ఇవ్వాలి. లేదంటే గత దరఖాస్తుల ఆధారంగా అయిన జాబితా రూపొందించాల్సి ఉంటుంది. ఏక పక్షంగా కాకుండా జిల్లా నియామక కమిటీ(డీఎసీసీ) సభ్యులంతా కలిసి ఎంపిక చేయాల్సి ఉంది. ఆ కమి టీలో సంబంధిత శాఖ హెచ్.ఓ.డీ, ఉపాధి కార్యాల యం (ఎంప్లాయిమెంట్) అధికారి, కలెక్టర్ లేదా ప్రతిని ధి ఉంటారు. ప్రతిభ ఆధారంగా రిజర్వేషన్ రోస్టర్ పద్ధతిలో ఎంపిక చేయాలి. కానీ మొదటి నుండి ఇవే మీ లేకుండా ఏజెన్సీ నిర్వాహకుడు నియామక పత్రా లు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. ఆది నుం డి ఉద్యోగాల భర్తీ అంశం వివాదాస్పదంగా మారుతున్నది. అధికారులకు, ఏజెన్సీ నిర్వాహకులకు మధ్య సమన్వయం లేకపోవడం అభ్యర్థుల్లో అయోమయాని కి కారణం అవుతోంది. మరోవైపు విధుల్లో చేరేందుకు వచ్చిన వారిలో సగం మంది స్థానికేతరులు ఉండటం గమనార్హం. ఒక్కో పోస్టుకు రూ. లక్షలు చేతులు మారాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.**

# ఇందిరమ్మ ఇంటి కోసం పైసలు అడుగుతుండ్రు సారూ..

**- ప్రజావాణిలో ఓ బాధితురాలు ఫిర్యాదు**

అక్షర దర్బార్, కేసముద్రం : ఇందిరమ్మ ఇల్లు కోసం పైసలు అడుగుతుండ్రు సారూ అని బోడ కవిత అనే బాధితురాలు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలోని ఇందిరమ్మ కమిటీ సభ్యులు తనకు మొదటి విడతలోనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామన్నారని తెలిపారు. దీంతో బాధితురాలు తనకున్న కాస్త గూడును తీసేసి ఇల్లు వస్తుందని ఆశతో ఎదురు చూశానని పేర్కొన్నారు. కానీ మొదటి విడతలో ఇల్లు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాట్రపల్లి గ్రామంలోని ఇందిరమ్మ కమిటీలోని ఓ ఇద్దరూ సభ్యులు తమ వద్దకు వచ్చి రెండో విడతలో ఇల్లు మంజూరు చేయిస్తామని, ఎమ్మెల్యే తమకు దగ్గరంటూ రూ.50 వేల నుంచి రూ.లక్ష డిమాండ్ చేస్తున్నారని నేను ఎక్కడి నుంచి తెవాలని గోడును వెళ్లబుచ్చింది. భర్త లేదు ఎలాంటి ఆదెరువు లేదు కనికరం లేకుండా డబ్బులు డిమాండ్ చేయడం న్యాయమేనా అని బోరున విలపించింది. ప్రభుత్వం స్పందించి భర్త లేని తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వేడుకున్నారు.



# ఆర్ఎస్ఐ సదానందం సేవలు స్ఫూర్తిదాయకం

**భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : పోలీసు శాఖలో 42 ఏళ్ల సేవలు అందించి సోమవారం పదవీ విరమణ పొందిన ఆర్ఎస్ఐ కే. సదానందం సేవలు స్ఫూర్తిదాయకమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పదవీ విరమణ పొందిన సదానందంను ఎస్పీ ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి ఉద్యోగికి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ ఏ.నరేష్ కుమార్, రిజర్వు ఇన్ స్పెక్టర్ లు నగేష్, రత్నం, శ్రీకాంత్, పోలీసు అధికారుల నేత యాది రెడ్డి, ఆర్ఐ సైదులు, ఆర్ఎస్ఐ రమేష్ పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చాలి

## శాంతియుత దీక్షలో ఉద్యమకారుల డిమాండ్

అక్షర దర్బార్ మల్హార్ : తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచెర్లలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శాంతియుత దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీ నియమించి ఝార్ఖండ్ తరహాలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులకు పెన్షన్లు బస్సు, ట్రైన్, హెల్త్ కార్డులు తదితర వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. శాంతియుత దీక్షా శిబిరానికి బీజేపీ మంథని అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు హాజరై ఉద్యమకారులకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో టియూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, మండల అధ్యక్షులు బూడిద సతీష్, ప్రదాన కార్యదర్శి బండారి శంకరయ్య,మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా, బడితెల వెంకటస్వామి, కోండ్ర సారయ్య, చొప్పరి రాజు, ముద్రవేణి కిష్టయ్య, గడ్డం సమ్మక్క, బండారి యశోద, జునగరి పద్మ,అక్కల రాజేశ్వరి, మద్దెల విజయ, మీనుగు నాగేష్, తోకల గట్టయ్య, ఆకుల సదానందం, రేకుంట్ల గోవర్ధన్. చల్ల మొండి తదితరులు పాల్గొన్నారు.







సమావేశంలో పాల్గొన్న వరంగల్ డిజిటల్ మీడియా ఎడిటర్లు

# సంఘటితంగా పోరాడుదాం

- నేడు అంతా డిజిటల్ మయమే..
- సమస్యలపై సంఘటితంగా పోరాడుదాం
- ఓరుగల్లు డిజిటల్ మీడియా ఎడిటర్స్
- డిజిటల్ మీడియా ఎడిటర్స్ కార్యవర్గం ఎన్నిక
- అధ్యక్షుడిగా కేశవమూర్తి, కార్యదర్శిగా రాజేశ్వర్ రావు

**అక్షరదర్బార్, హనుమకొండ:**

డిజిటల్ మీడియా అని చిన్నచూపు చూస్తే ఊరుకునేది లేదని, నేటి డిజిటల్ కాలంలో.. అన్ని పత్రికలూ సోషల్ మీడియా ప్లాట్ ఫాంనే ఆశ్రయిస్తున్నాయని వరంగల్ డిజిటల్ మీడియా ఎడిటర్లు అన్నారు. సోమవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఓరుగల్లు డిజిటల్ మీడియా ఎడిటర్ల సమావేశం 'వరంగల్ వాయిస్' ఎడిటర్ గడ్డం కేశవమూర్తి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా డిజిటల్ పేపర్లకు రాజకీయంగా, ప్రభుత్వ అధికారుల నుంచి రావాల్సిన గుర్తింపుపై చర్చించారు. మనం ఉన్నది ఆశించే స్థాయిలో కాదని, శాసించే స్థాయిలో ఉన్నామన్నారు. అన్ని పత్రికల్లా మనం కూడా ప్రభుత్వ, రాజకీయ, ప్రజల సమస్యలపై కథనాలు ఇస్తున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో అన్ని పేపర్లు డిజిటల్ వైపే చూస్తాయని పేర్కొన్నారు. అనంతరం ఓరుగల్లు డిజిటల్ మీడియా ఎడిటర్స్ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### - కార్యవర్గం ఇదే

**సంఘం సలహాదారులుగా 'నేటిధాత్రి' ఎడిటర్ కట్టా రాఘవేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజును ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా 'వరంగల్ వాయిస్' ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, ఉపాధ్యక్షులుగా 'స్పాట్ వాయిస్' ఎడిటర్ చెలిక రాజేంద్రప్రసాద్, 'అక్షరశక్తి' ఎడిటర్ పల్లె రవివంశీమోహన్, 'ఘంటారావం' ఎడిటర్ బొల్లెపల్లి కిషన్, ప్రధాన కార్యదర్శిగా 'అక్షర దర్బార్' ఎడిటర్ వేముల రాజేశ్వర్ రావు, సహాయ కార్యదర్శులుగా 'జననిర్ణయం' ఎడిటర్ దామెర రాజేందర్, 'మన కలం' ఎడిటర్ సుంకరనేని నర్సయ్య, 'అక్షర సవాల్' ఎడిటర్ బాదావత్ బాలాజీ నాయక్, సాంస్కృతిక కార్యదర్శిగా ఎడిటర్ యాంసాని శ్రీనివాస్, ట్రెజరరీగా కొడగాని మోహన్ రావు, మీడియా ఇన్ చార్జ్ గా 'స్పాట్ వాయిస్' నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా రావుల రాజేశం, లింగబత్తిని కృష్ణ, సంపతి ప్రభాకర్ రావు, దాసరి మధుసూదన్, వక్కల వెంకటస్వామి, చల్లా రాజిరెడ్డి, కోల జనార్దన్, కే.కిరణ్, పెంచాల రాజును ఎన్నుకున్నారు.**



# సేవా కార్యక్రమాల్లో పాల్గొనండి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

అక్షరదర్బార్, హనుమకొండ: పదవీవిరమణ అనంతరం పోలీస్ అధికారులు తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సుధీర్ఘ కాలం పని చేసి పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సొమవారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పదవీ విరమణ పొందిన వారిలో ఎస్ఐలు విద్యాసాగర్, గాలిబ్, సూర్యనారాయణ, పిలిప్ రాజు, యాకుబ్, ఏఎస్ఐలు గౌస్ పాషా, నాగేందర్ సింగ్, సంపత్, శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్ ఉన్నారు. కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సీపీని కలిసిన ఏఎస్పీ

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ పోలీస్ డివిజన్ నూతన ఏఎస్పీగా భాధ్యతలు చేపట్టిన శుభం ప్రకాష్ సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. నిరుపేద ప్రజలకు సత్వరమే న్యాయం అందించే రీతిలో క్రింది స్థాయి అధికారులపై పర్యవేక్షణ ఉండాలని ఈ సందర్భంగా సీపీ నూతన ఏఎస్పీకి సూచించారు. వరంగల్ ఏఎస్పీగా శుభం ప్రకాష్ శనివారం బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే.

## సమస్యల పరిష్కారంలో

# నిర్లక్ష్యం వద్దు

## - ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : అనేక సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 26 మంది ఫిర్యాదుదారులను ఎస్పీ కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజాదివాస్ లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు, పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.



### సరైన పత్రాలతో రండి

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : జిల్లాలోని వివిధ కేసుల్లో పోలీసు స్టేషన్లలో సీజింగ్ లో ఉన్న 182 వాహనాలను, వెహికల్ కు సంబంధించి సరైన పత్రాలు, ఆధార్ కార్డు చూపించి వాహన యజమానులు తీసుకెళ్లాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాహన రిజిస్ట్రేషన్ పత్రాలను సంబంధిత పోలీస్ స్టేషన్లో అందజేసి వాహనాలను తీసుకెళ్లాలని, వాహనాల జాబితా జిల్లా పోలీస్ వెబ్సైట్, ట్విట్టర్, లేదా ఎక్స్, ఫేస్ బుక్. లో పోస్ట్ చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. 6 నెలల లోపు తీసుకెళ్లకుంటే వేలం నిర్వహించనున్నట్లు ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు.

## బాధిత కుటుంబాలకు

# జీఎస్సార్ పరామర్శ

అక్షర దర్బార్, చిట్యాల : భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సోమవారం చిట్యాల మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిట్యాల మండలం తిరుమలాపూర్ గ్రామంలో కంచర్ల పోషాలు, చిట్యాల మండల కేంద్రంలో చింతకింది రాజమణి, నవాబుపేట గ్రామంలో మహమ్మద్ హకీమ్, కైలాపూర్ గ్రామంలో సకినాల కుమారస్వామి ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. రేగొండ మాజీ ఎంపీపీ మండల తిరుపతి గౌడ్ తల్లి ఆగమ్మ, రేపాక గ్రామానికి చెందిన బోయిని తిరుపతి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, రేగొండ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, నాయకులు పోనుగంటి వీరబ్రహ్మం పాల్గొన్నారు.



# బూడిదైన బతుకులు

- సంగారెడ్డి జిల్లా పారిశ్రామికవాడలో అగ్నిప్రమాదం

- మంటల్లో ఐదుగురు సజీవ దహనం

- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ఎనిమిది మంది మృతి
- పదుల సంఖ్యలో క్షతగాత్రులు.. పలువురి పరిస్థితి విషమం

అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి: సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ రసాయన పరిశ్రమలో సోమవారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. రియాక్టర్ పేలి భారీగా మంటలు వ్యాపించాయి. పేలుడు ధాటికి కార్మికులు కొన్ని మీటర్ల దూరంలో ఎగిరిపడ్డారు. మంటల్లో పదుల సంఖ్యలో కార్మికులు చిక్కుకున్నారు. వారిలో ఐదుగురు సజీవ దహనమవగా, మరో ఎనిమిది మంది ఆసుపత్రిలో చికిత్స అందిస్తుండగా మృతిచెందారు. అగ్నిప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. తీవ్రంగా గాయపడిన కార్మికులను ఆసుపత్రులకు తరలించారు. వారిలో 15 మంది కార్మికుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. పరిశ్రమలో మైక్రో క్రిస్టలైజ్డ్ సెల్యులోజ్ పౌడర్ తయారు చేస్తున్నక్రమంలో రియాక్టర్లో ఉష్ణోగ్రతలు పెరిగి, పేలుడు సంభవించినట్లు అగ్నిమాపకశాఖ అధికారులు భావిస్తున్నారు. పేలుడు ధాటికి రియాక్టర్ ఉన్న భవనం కుప్ప కూలింది. పక్కనే ఉన్న భవనం బీటలు వారింది. మరోవైపు మదీనగూడ ప్రణామ్ ఆస్పత్రిలో క్షతగాత్రులు చికిత్స పొందుతున్నారని తెలుసుకున్న వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అక్కడి వెళ్లారు. వారిని పరామర్శించి, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని భరోసానిచ్చారు.

**- పరిశ్రమ వద్ద ఉద్రిక్తత..**

సంగారెడ్డి జిల్లా పాశమైలారం రసాయన పరిశ్రమ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. పరిశ్రమలోకి చొచ్చుకెళ్లేందుకు కార్మికుల కుటుంబాలు యత్నించాయి. తమవారి ఆచూకీ చెప్పాలంటూ బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలోకి వారిని వెళ్లనివ్వకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో కుటుంబసభ్యులు, పోలీసుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఘటనాస్థలిలో కార్మికుల కుటుంబాల రోదనలు మిన్నంటుతున్నాయి.

**- సీఎం, మాజీ సీఎం, మంత్రులు, గవర్నర్ దిగ్భ్రాంతి..**

ప్రమాద ఘటనపై సీఎం రేవంత్రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్కుమార్, మాజీ సీఎం కేసీఆర్, గవర్నర్ జిష్ణుదేవ్వర్మ, మాజీ మంత్రి హరీశ్రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.





## 'విరోధి' ని క్రమంలో భద్రకాళి..

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ మహానగరంలో పరమ పావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవాలు సోమవారం ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం నిత్యాహ్నికం పూర్తిచేసిన పిమ్మట అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్చాశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి "విరోధిని" గాను షోడశీ క్రమాన్ని అనుసరించి "వహ్నివాసిని" గాను ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు ఆధ్వర్యంలో అలంకరించి, పూజారాధనలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు మంచినీటి వసతి, ప్రసాద వితరణలను ఆలయ ఈఓ శేషు భారతి, ఆలయ సిబ్బంది, ధర్మకర్తల ఆధ్వర్యంలో ఏర్పాటు  చేశారు.

# అడిగేదెవరు... ఐ డోంట్ కేర్..!

- ఇటుక బట్టీలో నిబంధనలకు బహిరంగ పాతర
- తగ్గేదే లేదంటున్న సదరు ఇటుక బట్టి వ్యాపారి
- అందరికీ అన్నీ ముడుతున్నాయంటూ ఢింకం
- బట్టీల్లో మగ్గుతున్న కార్మికులు
- చెరువు మట్టీ తరిలించేదుకు సన్నాహాలు
- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు



అక్షరదర్బార్, కాటారం: మహదేవపూర్ మండల కేంద్ర సమీప గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఇటుక బట్టీ వ్యాపారీ అంతా నా ఇష్టం అన్నట్లుగా ప్రవర్తిస్తున్న తీరు అక్కడ హాట్ టాపిక్ అవుతున్నది. ఇప్పటికే గత ఐదేళ్లుగా ఎలాంటి పర్మిషన్లు లేకుండానే దర్జాగా ఇటుక బట్టీ వ్యాపారాన్ని నడిపించుకోసాగగా చట్టం తన చేతుల్లో ఉందని ఐ డోంట్ కేర్ అంటున్నట్లుగా తెలుస్తోంది. అందరినీ ఎలా మేనేజ్ చేయాలో తనకు బాగా తెలుసని ఆ ప్రాంతంలోనే ఇటుక బట్టీ వ్యాపారాన్ని ఎలా నడిపిస్తానో చూడండంటూ బహిరంగ సవాళ్లు విసురుతున్నట్లుగా సమాచారం.ఈ నేపథ్యంలోనే ఆ గ్రామ నడిబొడ్డునే యథావిధిగా తన ఇటుక బట్టీ వ్యాపారాన్ని కొనసాగిస్తూ ప్రభుత్వ ఖజానా గండికోడుతూ అధికార యంత్రాంగానికి ఓపెన్ ఛాలెంజ్ విసురుతున్నాడు. అలా ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న కొద్ది దూరంలోనే గుడి, బడి, జనావాసాల మధ్యలో ఇటుక బట్టీ వ్యాపారాన్ని ఏలుతుండగా చూస్తూ ఊరుకోవడం అందరి వంతుగా మారిందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. కాగా సదరు వ్యాపారి ధనోపేక్షనే లక్ష్యంగా ఏకంగా వాల్టా, వాణిజ్య, కార్మిక, పంచాయతీ వంటి శాఖల చట్టాలనే ఉల్లంఘిస్తూ ముందుకుసాగుతుండగా పట్టించుకోవాల్సిన సదరు అధికారులు కళ్ళుండి చూడలేని కబోదుల్లా వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తుంది.

**- ఆ బట్టీలో మగ్గుతున్న కార్మికులు**

ఆ ఇటుక బట్టీలో పని చేసే  కార్మికులకు ఎలాంటి భరోసా లేకుండా పోయిందంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాల నుండీ తక్కువ డబ్బులకు మాట్లాడుకుని కార్మికులను రప్పించుకుని పని చేయించుకుంటునట్లుగా తెలుస్తోంది. కార్మిక శాఖ చట్టం ప్రకారం ఇటుక బట్టీల్లో పనిచేసే కార్మికులకు అన్నీ రకాల సౌకర్యాలు కల్పించాల్సింది ఉండగా సదరు వ్యాపారి అవేం కల్పించడం లేదన్నట్లుగా తెలుస్తోంది. వారికి బ్యాంకు ఖాతాలు తీయడమే కాకుండా పక్కాగా నివాస ప్రదేశాలు ఏర్పాటు చేసి వారు స్నానం చేయడానికి తాత్కాలిక బాత్రూం షెడ్లు సైతం నిర్మించాల్సి ఉంటుంది. అయితే సదరు వ్యాపారి అలాంటివేం లేకుండానే కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తున్నట్లుగా సర్వత్రా చర్చించుకున్నారు. అలాగే బాలకార్మికులతో సైతం చాకిరి చేయిస్తున్నట్లుగా విశ్వసనీయ సమాచారం.

**- అందరికీ అన్నీ ముడుతున్నాయంటూ ఢింకం**

జనావాసంలోనే ఇటుక బట్టీ నడిపిస్తున్న సదరు వ్యాపారికి అందరి అండదండలు మెండుగా ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఇటుక బట్టీ వ్యవహారం గురించి ఎవరైనా అడిగితే అంతా కామనే అని అందరికీ అన్నీ ముట్టజెపుతున్నట్లుగా ఓపెన్ గానే చెప్పేస్తున్నాడట. ప్రశ్నించే ఎంతటి వారికైనా ఓ రేటు ఉంటుందని అందుకనుగుణంగా వారికి అన్నీ చేరుతాయనే ప్రచారం అంతటా జరుగుతుంది.ఈ క్రమంలోనే సదరు వ్యాపారి ఆయా సంబంధిత అధికారులకు కొందరికీ నెల చొప్పున, మరికొందరికి ఒకేసారి ప్యాకేజీ చొప్పున లెక్క కట్టి చెల్లించి తన ఇటుక బట్టీ వ్యాపార సామ్రాజ్యాన్ని ఏలుతున్న తీరు ఔరా అనిపించాల్సిందే. అలాగే రైతులు తమ వ్యవసాయ అవసరాల కోసమని చెరువుల్లో మట్టి కావాలంటే సవాలక్ష సాకులు చూపించే ఇరిగేషన్ అధికారులు చెరువులను చెరబడుతుంటే పట్టించుకోకపోవడం గమ్మున ఉండడంలో ఆంతర్యమేమిటో ఇప్పటికి అర్థం కాలేని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే కిష్టారావు పేట చెరువులో మట్టిని తోడిన సదరు వ్యాపారి ఆ మట్టిని సేఫ్ గా తరలించేందుకు పథకం రూపుదిద్దుకున్నట్లుగా ఇన్ఫర్మేషన్. రాత్రికి రాత్రే ఆ చెరువు మట్టిని తరలించేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నట్లుగా వినిపిస్తోంది.

# విలాసాగర్ లో మళ్లీ ఇసుక దందా

- డంపులు ఏర్పాటు చేసి లారీల్లో తరలింపు
- కాటారం టూ భూపాలపల్లి మధ్యలో డంపులు చేసి తరలింపు
- వర్షాకాలం కావడంతో ఇసుకకు రెక్కలు
- క్యాష్ చేసుకుంటున్న ఇసుకాసురులు



అక్షరదర్బార్, కాటారం: కాటారం మండలంలోని విలాసాగర్ పరిధిలో గల మానేరు వాగులో కొందరు ఇసుకాసురులు ఇసుక దందాకు మళ్ళీ ఆజ్యం పోస్తున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. స్థానిక ఇండ్ల నిర్మాణాల పేరుతో అనుమతులు తీసుకుని లారీల్లో తరలిస్తూ క్యాష్ చేసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. స్థానిక అవసరాల పేరుతో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తీసుకొచ్చి డంపులు ఏర్పాటు చేస్తుండగా ఆ ఇసుకను రాత్రి వేళల్లో లారీల్లో తరలిస్తూ ఇసుక ఫ్రాడింగ్ కు పాల్పడుతున్నట్లుగా తెలుస్తోంది. అనుమతుల పేరుని వాడుకుని ఆ నిబంధనలని పక్కదారి పట్టించి ఇసుకను వరంగల్ లాంటి పట్టణాలకు తరలించి సొమ్ము చేసుకున్నట్లుగా సమాచారం. ఒక లారీకి 13 ట్రాక్టర్ల ఇసుక సరిపోతుండగ రూ. 2వేలకు ఇసుకని తెప్పించుకుని లారీని నింపి పంపిస్తున్నట్లుగా వినిపిస్తోంది. పట్టణాల్లో ఒక లారీ ఇసుకకు సుమారు రూ.40వేల నుండి రూ.50 వేల మధ్యలో రేటు పలుకుతుండగా తక్కువ రేటుతో ట్రాక్టర్ల ద్వారా కొనుగోలు చేసుకుని సొమ్ము చేసుకుంటున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఇలా రాత్రి వేళల్లో దర్జాగా ఇసుక దందా కొనసాగిస్తుండగా అడ్డు చెప్పాల్సిన వ్యవస్థను తమ ధన బలంతో అడ్డు తొలగించుకున్నట్లుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి.


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA  RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915